జీవన్ ఫిలింస్ వారి



పతివ్రత

దర్శకత్వం. సి.హెచ్. నారాయణమూర్తి * నిర్మాత. పిల్లా అప్పలనరసయ్య

పతివ్రత

కథా సంగ్రహం

పల్లవదేశ మహారాజు మహేంద్రుడు. అతని భార్య రాజ్యలక్ష్మి, యువరాజు మణిశేఖరుడు.

కులశేఖరుడు కోసలదేశపు రాజు. అతని భార్య కనకవల్లి, కుమారుడు రాజేంద్రుడు.

మహేంద్రుడు, కులశేఖరుడు యిరుగుపొరుగు రాజ్యాధిపతులేగాక ఆప్తమిత్రులు కూడా. ఒకసారి కులశేఖరుడు మహేంద్రునికి అతిధిగా వస్తాడు. రాజమర్యాదలతో గౌరవించబడతాడు. రాణి రాజ్యలక్ష్మి అతిధి పట్ల సోదరప్రేమతో చనువుగా సత్కారాలు చేస్తుంది. దీనితో మహేంద్రుడు భార్య శీలాన్ని శంకిస్తాడు. కులశేఖరుని అంతమొందించ తనమంత్రి బుద్ధిమతిని వినియోగిస్తాడు. రాణి నిర్దోషి అని బుద్ధిమతి గ్రహిస్తాడు. ఉపాయంగా కులశేఖరుని అంతఃపురంనుండి అంతర్ధానం చేస్తాడు.

మహేంద్రుడు భార్యను పతితఅని నిందిస్తాడు. చెరసాలలో బంధించి పిదప మరణదండన విధించుతాడు. ఆమె పూర్ణ గర్భవతి, ఆడపిల్ల జనిస్తుంది. ఆ పసికూనపైసైతం కనికరంలేక మహేంద్రుడు ఆ పాపను అడవిలో పారవేయ ఆజ్ఞాపించుతాడు. శశాంకుడు ఆబిడ్డను పెట్టెలోవుంచి ఏటిలో వదలుతాడు.

రాణి రాజ్యలక్ష్మిని వధించకుండా మంత్రులు రహస్యంగా వదలుతారు. తల్లి ఎడబాటుకు విచారంతో యువరాజు మణిశేఖరుడు మరణించుతాడు. ఏటిలో విడిచిన బాలిక మల్లికను నాయుగోపాలుడు, యశోద అనే దంపతులు పెంచి పెద్దచేస్తారు. అరణ్యంలో రాణి రాజ్యలక్ష్మి కోయవారి సహాయంతో మునిపల్లె చేరుతుంది.

కులశేఖరుని కుమారుడు రాజేంద్రుడు దేశపర్యటన సందర్భంగా మల్లికను కలుసుకొంటాడు. వారిద్దరిమధ్య ప్రేమ చిగురిస్తుంది. కాని పెద్దల అంగీకారం లేకపోవటంతో వారి ప్రేమకు ఎడబాటు కలుగుతుంది.

ఈలోగా పల్లవదేశ ప్రధాని పుత్రుడు ప్రచండుడు తన ఉంపుడుగత్తె మనోహరిని నాటి రాకుమారి మల్లిక అని మభ్యపెట్టి మహేంద్రుని నమ్మిస్తాడు. మనోహరి యువరాణిగా చలామణి అవుతుంది.

రాజేంద్రుడు మల్లికను రహస్యంగా కలుసుకొని రాజ్యంవదలి వెళ్ళిపోతారు.

కులశేఖరుడు తన కొడుకు రాజేంద్రుని జాడ తెలియక విచారిస్తాడు. ఇదంతా నామగోపాలుని పన్నాగమని అతన్ని బంధిస్తాడు. చివరకు మల్లిక మహేంద్రుని పుత్రికయని, రాకుమారియని గ్రహిస్తాడు. సంతోషంతో వారికొరకు వెదికిస్తాడు.

మల్లిక అరణ్యంలో ప్రమాదవశాత్తు రాణి రాజ్యలక్ష్మిని కలుసుకొంటుంది. కాని వారు ఒకరినొకరు గుర్తించలేకపోతారు. పిదప రాజేంద్రుడు మల్లిక కలుసుకొని పల్లవదేశం చేరతారు. మహేంద్రుడు మారువేషంతో యువరాణి మనోహరి అంతఃపుర పరిచారకుడుగా చేరతాడు. యువరాణి రాజేంద్రుని మోహిస్తుంది. కోర్కె తీర్చమని కోరుతుంది. రాజేంద్రుడు నిరాకరిస్తాడు. ఈఘట్టంలో ఆమెప్రియుడు ప్రచండుడు ప్రవేశించి రాజేంద్రునిపై కత్తిదూస్తాడు. యుద్ధం జరుగుతుంది. తనను నిరాకరించినందుకు మనోహరి రాజేంద్రునిపైకి కత్తి విసురుతుంది. అది గురితప్పి ప్రచండుని అంతమొందిస్తుంది. హత్యావేరం రాజేంద్రునిపై మోపబడుతుంది.

* మల్లిక - రాజేంద్రుల ప్రేమ ఫలిస్తుందా ?

* మహారాణి రాజ్యలక్ష్మి ఏమవుతుంది ?

* అసలు యువరాణి ఎవరవుతారు ?

మిగతా కథ వెండితెరపై చూడండి.

* పాటలు *

రచన : అనిశెట్టి **పాట 1** **పాడినది : బేబి కృష్ణవేణి**

మణిశేఖరుడు : హేయ్ ! - ఇది మా పంచకల్యాణి
రయమున పరుగిడునోయి - చూడండీ చలాకీగుణం
మెరుపల్లె సాగుచుపోతాం - జగమంతచూసివస్తాం ॥ఇది॥
వెనుగాలివంటి తురంగం - ఇది పొంగిపోవు సాగర తరంగం
గుట్టలైన, మిట్టలైన - కొండలైన, గోతులైన
పైకెగసిపోయె పతంగం - హేయ్ ॥ఇది॥
మహారాజ మందిరం నివాసం - వేడిపాయసాన్న మే దీనిగ్రాసం
మా గుఱ్ఱమెక్కినేను - మబ్బులపై కెగిరేను
స్వర్గమ్మె చూసివస్తాం ॥ఇది॥

రచన : అనిశెట్టి **పాట 2** **పాడినది : మాధపపెద్ది, పి. లీల**

విశ్వామిత్రుడు : ఓం నమో నారాయణ
మేనక: నారాయణా యనుచు - పారాయణంచేయు ఋషితో
ఆశ చెందినా, అప్సరస నేనేలే - నీ చెలికనవో
నీ చెలిగనవా చలించవా - కన్నె ఆశలే ఫలించవా
ముక్తియె నిను వలపించినా - మోహాలు విడుట భావ్యమా ॥నీ చెలి॥
ఆశతో మనసే, తెలిపెను చెలియే - కనవో దీక్ష మానవో
ఒకసారి నాట్యం కానవో - అచ్ఛుతయోగం లగ్నం మిథునం
రెండుకూడే చెలిని చేరవో - యోగం లగ్నమిథునం
రెండుకూడే చెలిని చేరవో ॥నీచెలి॥
తానై వచ్చే తాపమునించే - పడతీ గానవించవో
నినుజూచి వలచి నేడెనోయ్ - ఈవేళా ధ్యానమేలా
మోహలీలా స్వర్గమేగదోయ్ ॥నీచెలి॥
విశ్వా: వింతమన్మధుని, లీలలోకాద్భుతం - సుమాలనే విసరి మాయమాయె
ఎవరయే - సుమించగా జనించెను - మోహాలే
నీవే - నీవే చెలియా - నారాణి - అమరవాణి - నీవే
మేనక: ఇలయే - కలయై - తరించె జీవితమె స్వామీ
విశ్వా: నను వలపించెడి, నవలోకం కానిపించె నేడే
మేనక: ఏమో, తపసే, నాచెంత ఫలించేనో
విశ్వా: ఏమో, రమణీ - నా స్వర్గమిదేనేమో - రాణీ

ఆశలేపండినా సౌఖ్యములునిండినా
అమృతములూరించే ఆనందమై జీవితం
మేనక: తన్మయత నైతిని, మనసంత ఊయలూగెనే
వి & మే: ఇలలో అనురాగం నవభోగం మనదే
మేనక: ఏమో - తపసే - నాచెంత ఫలించేనో
విశ్వా: నీవే - చెలియా! నారాణి - అధరవాణి
విశ్వా, మేన : మధురం !
విశ్వా : ప్రణయం !
విశ్వా, మేన : మధురం !
తాపస ప్రియుడవై వరించెను - తరుణ జీవితం తరించెను
కన్నె ఆశలే ఫలించెను - స్వర్గమీ భువి లభించెను
ఈ అనురాగం నవభోగం - ముల్లోకాలను కలంచెను
ఈ వరమే నే కోరితిని - మేని చెంత నే చేరితిని

రచన : అనిశెట్టి. పాట-3 పాడినది : పి. లీల

రాజ్యలక్ష్మి : రావో రాధా మోహనా
నమ్మినానోయ్ - రాధాకృష్ణా - గోకులకృష్ణా
వసంతపు వెన్నెలే నను వలపించే - చిగురించే నా జీవితమందీ ప్రేమ
శ్యామల వర్ణా! గోకులకృష్ణా ॥రావో॥
నీ మమతే ఊహలలో - తను ఊగించే, మనసూరించే
నీ ప్రియురాలినిరా - కనవేరా-నీ మధురానంద గానమ్ములలోన సదా
తరించుటకేలే - తపించే నీ రాధా
వలపుల రాజా - గోకుల కృష్ణా ॥రావో॥
వరించితినోయీ - తపించితినోయీ
వలపుల రాజా - గోకులకృష్ణా ॥రావో॥

రచన : అనిశెట్టి పాట-4 పాడినది: పి. లీల& కోరస్

మల్లిక : లేత లేత వయసులో - జాతి మేలు కోరుతూ
దేశభక్తి నేర్చుకుందాం-తప్పు-ఒప్పు - తెలిసిమనం నడుచుకుందాం
ఊ - అనండి
కోరస్: లేత లేత వయసులో
మల్లి : జాతి మేలు కోరుతూ

కోరస్: జాతి మేలు కోరుతూ
మల్లి : దేశభక్తి నేర్చుకుందాం-తప్పు-ఒప్పు- తెలిసి మనం నడుచుకుందాం
కోరస్: లేత లేత వయసులో - జాతిమేలు కోరుతూ
దేశభక్తి నేర్చుకుందాం - తప్పు ఒప్పు
తెలిసి మనం నడుచుకుందాం ॥లేత॥
మల్లి : శ్రద్ధతోడ చదువులన్ని పఠన చేదాం
మల్లి, కోరస్: శ్రద్ధతోడ చదువులన్ని పఠన చేదాం
మల్లి : సుజనులతో సావాసం కోరుకుందాం
కోరస్: సుజనులతో సావాసం కోరుకుందాం
మల్లి : శక్తికొలది పరులకెపుడు మేలు చేదాం
మన జీవితాలే నుంచిగ నడిపించుకొందాం - లేతలేత వయసులో
కోరస్: జాతి మేలు కోరుతూ దేశభక్తి నేర్చుకుందాం - తప్పు ఒప్పు
తెలిసి మనం నడచుకొందాం ॥లేత॥
మల్లి : ధర్మమెరిగి అనుదినమూ నడచుకొందాం
కోరస్: ధర్మమెరిగి అనుదినమూ నడచుకొందాం
మల్లి : దేశమాత పదముల పూజించుకొందాం
కోరస్: దేశమాత పదముల పూజించు కుందాం
మల్లి : జనులమేలు కుపకరించు దారి చూద్దాం
మన జీవితాలె పావనముగ మార్చుకుందాం - లేతలేత వయసులో
కోరస్: జాతి మేలు కోరుతూ - దేశభక్తి నేర్చుకుందాం - తప్పు ఒప్పు-
తెలిసి మనం నడచుకుందాం ।లేత।
మల్లి : నమ్మినట్టి వారికి చెడుచేయగరాదు
కోరస్: నమ్మినట్టివారికి చెడుచేయగరాదు
మల్లి : తల్లియిచ్చు ఆజ్ఞలనే మీరగరాదు
కోరస్: తల్లి యిచ్చు ఆజ్ఞలనే మీరగరాదు
మల్లి : జగమున కాదర్శమైన పౌరులరీతి
బ్రతికి చిరకీర్తిని పొందుటయే ఉత్తమనీతి - లేత లేత వయసులో
కోరస్: ॥లేత లేత వయసులో॥

రచన: అనిశెట్టి పాట 5 పాడినది: పి. బి. శ్రీనివాస్ & కోరస్

రాజేంద్రుడు :- చిన్నారి వన్నెలాడీ, నీతో
స్నేహంకోరి వుంటినమ్మా - నీవే అందాల దేవతవులే

నిన్నా - ధ్యానించకుండా బ్రతుకనమ్మా

నా-మోహాల ముద్దుగుమ్మా - నిన్నా చేరకుండా విడువనమ్మా - నా

కండ్లార నిన్ను జూచి - ఇంక నే కలియకుండా వీడనమ్మా - నిన్ను నే

కలియకుండా వీడనమ్మా

హేయ్!

ఆనంద విలాసినిలా - అందం చిందు మోహినిలా

ఏటిదారి ఏలవచ్చినావమ్మా- నీవు! నన్ను జూచి మారుపలక వేలమ్మా

కోరస్: తన్న తన తాని తనీ తన్నానీ - తన్నీ-తన్న తాని తన తన్నీ తన్నాని

రాజేం: అమ్మాయ్ ! ||ఆనంద||

సిగ్గుజెంది వగలమారితూలేనా - ఆ అడుగులే అద్భుతనాట్యమాయెను

పిల్లా ! నీవెంట నామనసే సాగెనూ - నీదూ

కన్నులందు ఆశలేవో మెరసెనూ - చెలియా ||ఏటి||

కోరస్: తన్న తన తానీ తని తన్నానీ ! తన్నీ

రాజే : ఓహో !

కోరస్: తన్న తాని తాన తన్న తందానా ||ఆనంద||

రాజే : సంతసాలు నిండేను - రూపెకనుల విందౌను

కోరస్: తందాన తాన తాన తందానా

రాజే : ఈగానమె కలిపె స్నేహాలు - కలిగె నాలో మోహాలు

కోరస్: తందాన తందాన తందానా

రాజే : జంటగోరి కాచియున్నా తెలుసుకో-వచ్చి

ఒంటరిగా ఒక్కసారి కలుసుకో - చెలియా

అందరు: ఏటిదారి ఏలవచ్చినావమ్మా

నన్ను జూచి మారుపలకవేలమ్మా ||ఆనంద||

రచన: అనిశెట్టి పాట 6 పాడినవారు: పి బి. శ్రీనివాస్ & పి. లీల

రాజే : సా — సా

మల్లిక: సా — సా

రా : పా — పా

మ : పా — పా

రా : సా —

పాడమ్మా ! — మోహనమూర్తివి నీవో

మ : మోహనమూర్తివి నీవో
రా : మోహనమూర్తివినీవో - ఎదనిండేను, తాపములేవో
మ : మోహనమూర్తివి నీవో - ఎదనిండేను, తాపములేవో
రా & మ: మోహనమూర్తివినీవో ||
రా : రాగపుస్వరములె జనించెను నాలో
మ : రాగపుస్వరములె జనించెను నాలో
రా : అనురాగపు స్వర్గమె జనించెను నీలో
మ : రాగపు స్వరములె జనించెను నాలో
రా : స్నేహమే కాంక్షగ కలంచెనిదేలో
మ : స్నేహమే కాంక్షగ కలంచెనిదేలో
రా : జీవితమే, సుఖమౌలే
పిల్లా ! ఇంకా సంశయమా ? - జీవితమే - సుఖమౌలే
రా & మ: ఇంద్రలోకమే కాంచితి నేనే |మో|
రా : హంస నడకలే కురులే పొరలే కెరటాలే
మ : హంసనడకలే కురులే పొరలే కెరటాలే
రా : మెరుపై ఆడెనులే నడుమే ముచ్చట గూర్చెనులే - మెరుపై
మ : ఆడెనులే నడుమే ముచ్చట గూర్చెనులే
రా : ఆశల మొలకలవే-కన్నె - తీయని పలుకులవే
ఇంపు గూర్చెడు ఈ స్నేహం - హృదిలో అమృత మొలికెనులే
అందం చందం తన్మయ మొనరించే - స్వరం పాడమా ?
మ : పా దా ప ద సా ద స రీ సా ద ప గా
రా : డెందం గానం నాట్యం కరగించే
మ : రీగా రిగపా గపదా సాగరిసా
రా, మ: అందం చందం తన్మయ మొనరించే
డెందం గానం నాట్యం కరగించే
రా : చూపులవే ప్రణయాలే కలిపెనులే
మ : గరి సరిదా సరిగ పగా పదరిస దా
రా : దివ్యశక్తి ప్రేమమూర్తి
మ : పాద పదస దాస దసరి
రా : చెలిమియె సుమించెగద - చిలికెను ప్రణయసుధ

మనకిదె దివ్యకథ
రా, మ: గరిరిస సదసపద రిససద దసదగప దపపగ గరిగరిస ||మో||

రచన : వేణుగోపాల్

రా : కలలు కంటినిలే గోపాల - కన్నుల కనరావా
మ : కరివరదాయక - నిన్నే నమ్మితి కావవా ||మో||

రచన : ఆసిశెట్టి పాట 7 పాడినది: ఘంటసాల, పి. సుశీల

మల్లి : సరసమా - నాతో - సరసమా - ఆశ లేవో విరిసే మదిలో
ఆనందామృతం నింపేవేళా ||సరస||
రా : న్యాయమా - నీకిది-న్యాయమా - నను వలపించి నను వరియించి
సరసమేలంటు సాకు చెప్పుట- న్యాయమా-నీకిది న్యాయమా
ఆశలేవో విరిసే మదిలో - ఆనందామృతం నింపేవేళా ||న్యాయమా
మల్లి : ఈ యువకులను నమ్మ నేరాదు
నమ్మితే. తంటాలే - మీతో ఎప్పుడూ తంటాలే
రాజే: మగువల చిత్తం - ఎంతో విచిత్రం
మాటలే బూటకం - అంతా మాయా నాటకం
మల్లి : అబ్బో !
రాజే: ఇటురా అమ్మాయ్ ! ||న్యా||
మల్లి : జాబిలి నీవిటు రావో - నాతో చరించ లేవో
కమ్మని తావులు మీరే - గాలుల వీవనలో
రాజే: దేవతవై వరియించీ - నా జీవితమే నిలిపేవో
అనురాగమె నిండగా - పున్నమియె పండగా
చేరవో నా కౌగిలీ - ప్రియమైనా ఓ చెలీ
రా, మ: ఆశలేవో విరిసే మదిలో - ఆనందామృతం నింపేవేళా ||సరస||

రచన : వేణుగోపాల్ పాట 8 పాడినది: పిఠాపురం & అప్పారావు

అనుభవం : హే — హేయ్!
రాజేంద్ర: హూ — హూయ్ !

ఆటవుభావం అవసరం - ఓరబ్బీ-చెప్ప నేల భామలే మనకవసరం
కమ్మని గుమ్మల కలసివుంటే నేరమా
మగువ, రమ్మనికోరిన వెంటనె మురిసిపోలేమా

అను : కాంతల వెంటబడుట పైత్యము - ఓ సుర
కల్యాణమె దీనికి వైద్యమూ
కన్నులుకలిపి మనసుదోచుకు నేరు - పలికిన లేనిపోని పరిహాసాలాడేరు
అబ్బో! ఏదీవద్దుర బుద్ధికలిగి ఉందము
ఓరబ్బీ! అందులోనె ఉన్నదిరా రహస్యం

రాజే : జగతిలోని మాయలను తెలుసుకో - నీఒక్కకంట కనిపెట్టి మసలుకో

అను : ఎవరు?

రాజే : నీ ఒక్కకంట కనిపెట్టి మసలుకో

అను : నేనా?

రాజే : చూడ మహాచిత్రమైన బాటలూ - ఓరబ్బీ
మాటలమృత మొలుక కానరాని వింత వింతలోకమూ ||అటకు||

అను : అందమెచిందేటి యౌవనం - ఆహా! దేహచ్ఛాయ అపరంజికుందనం
నవ్వులొలుకు మోములోన కలవరం
చక్కని వన్నెలాడి నెన్నుకొనుట అవసరం
ఏదీ వద్దుర బుద్ధి కలిగి ఉందము
ఓరబ్బీ అందులోనె ఉన్నదిరారహస్యం

రాజే : పువ్వులలో దేన్ని తుమ్మెద చేరదూ?

అను : సంపెంగపువ్వని తెలుసునాకు పలకవో

రాజే : నీటిలోన మీనమెటుల యుండును?

అను : అదినీటిలోనె పీల్చిగాలి బ్రతుకును

రాజే : ఎల్లవేళ భూమి ఎటుల తిరుగును?

అను : అది దైవశక్తితోనే అదితిరుగును

రాజే : జగతిశిలమే మగువల కదిఅందము

రాజే; అను: మనకానందమె సంసారపు స్వర్గము ప్రణయ విజయము
మది వింతవింత భావాలేవో లేచెను
ఇటుమోదమెంతో పొంగెనులే పోదము
డింబరి డింబరి డింబరి డింబరి గుమ్మారీ
డప్పా డింబరి డింబరి గుమ్మలమారీ

రచన : అనిశెట్టి **పాట—9** **పాడినది : జానకి**

మనోహరి: వేదాంతుల మందు రండి - చేసేదంతా మోసమండీ
మీకింత నటన న్యాయమా - ఇది మోసమా - వ్యామోహమా
నీవే నా జగన్మోహిని సుందరాంగి
నినుజూచి కావ్యాలు పాడుకోలేమా
అని పొగుడుతారంతా

1 రసికుడు : వహ్వా !
తెప్ప తేరనిమ్ము - చేరనిమ్ము
కనుల నేతిరి ! ముత్యములుపోసి, పూజచేస్తామని

2 రసికుడు: భేష్ ! భేష్ ! భేష్ !
కన్నెలనే మాయజేసి - కనులు గప్పి వెళిపోదురండి
పురుషులకే తత్వం - తాపమా ! శాపమా ! నైజమా ॥వేదాం॥

రచన : అనిశెట్టి **పాట-10** **పాడినది: పి. లీల**

మనోహరి : ఒక పలుకు - ఒక కులుకు - మది మోహాలే చిలుకు
నను మోసపుచ్చు నీ పలుకు - మాయజేసి రమ్మనకు ॥ఒక పలుకు॥
ప్రణయం అతి మధురం - అనుమానాలే నిజమోయీ
ప్రియుడా చెలి నిను మనమున - పూజించేనోయీ
ప్రియతమా ! ఇటు చూడుమా
నను పలకరించి - ఆదరించి - గారవించుమా ॥ఒక పలుకు॥
జగమే మనకిక బానిస - నీవే మహారాజా !
సుఖమే మనదోయి ! ఇకపై నేనే మహారాణీ
తాపమా అదే మోహామా - విలాసాలయందు తేలియాడి
సోలిపోదమా. ॥ఒక పలుకు॥

— శుభం —

★ నటీనటులు ★

యస్. వి. రంగారావు	...	మహేంద్రుడు
జెమినీగణేశన్	...	రాజేంద్రుడు
పి. యస్. వీరప్ప	...	కులశేఖరుడు
చంద్రబాబు	...	అనుభవం
నంబియార్	...	ప్రచండుడు
మాష్టర్ బాబ్జీ	...	చిన్నరాజేంద్రుడు
ఏలుమలై		నామగోపాలుడు
కాకారాధాకృష్ణ	...	పూలరంగడు
సావిత్రి	...	మల్లిక
జి. వరలక్ష్మి	...	రాజ్యలక్ష్మి
రాజసులోచన	...	మనోహరి
జయలక్ష్మి	...	కనకవల్లి
అంగముత్తు	...	యశోద

మరియు కుచలకుమారి

నేపథ్య గాయకులు :

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పిఠాపురం, కొమ్మినేని అప్పారావు, సుశీల, పి. లీల, జానకి, జేబి కృష్ణవేణి.

టెక్నీషియన్లు :

కథ, స్క్రీన్‌ప్లే	...	చిత్రపు నారాయణమూర్తి, బి.ఎ.
మాటలు	...	అనిశెట్టి
పాటలు	...	అనిశెట్టి అండ్ వేణుగోపాల్
సంగీతం	...	యం. రంగారావు
ఛాయాగ్రహణ	...	యం. ప్రకాశ్
స్టూడియో	...	జయంతి, వాహిని, గోల్డెన్
దర్శకత్వము	...	చిత్రపు నారాయణమూర్తి, బి ఎ.
నిర్వహణ	...	జి. మోహన్‌రావు
నిర్మాత	...	సిళ్ళా అప్పలనర్సయ్య పాత్రుడు

డిస్ట్రిబ్యూటర్లు :—

పరమేశ్వరీ ఫిలింస్ (ప్రైవేట్) లిమిటెడ్,

గాంధీనగరం :: విజయవాడ-2